

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 160 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం 11, మే 2026 | పేజీలు 5 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్







# సీఎం పీఠమెక్కిన దళపతి !








**తమిళనాడు సీఎం పీఠాన్ని అధిరోహించిన విజయ్ జోసెఫ్**

**ఎట్టకేలకు తమిళనాడు సీఎం పీఠంపై ముగిసిన ఉత్కంఠ**

**మహోన్నత శిఖరాగ్రంగా ప్రమాణ స్వీకారం చేసిన విజయ్**

**విజయ్ ప్రమాణ స్వీకారానికి హాజరైన రాహుల్ గాంధీ**

**తమిళనాడు రాజకీయాలు దేశానికి వెన్నదన్నులాంటివి**

**కన్నుల పండుగగా సాగిన విజయ్ ప్రమాణ స్వీకారం**

**అధికారం కన్నా ఆలోచనతో ముందుకు సాగుతున్న విజయ్**

**సీఎంగా మొదటి సంతకంతోనే ప్రజాకర్షణ**

**రాష్ట్ర ఆర్థిక వణరులను పెంపొందించుకోవాలి**

**కష్టపడి తెచ్చుకున్న అధికారానికి ఎంతో ఇష్టపడి ప్రజాసేవ చేయాలి : డాక్టర్ బరిగెల శివ**



హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ఎట్టకేలకు తమిళనాడు సీఎం పీఠంను అధిరోహించిన నూతన సీఎం విజయ్ జోసెఫ్ ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ తన అభినందనలు తెలిపారు. ఒక సామాన్య సినీ హీరో కష్టపడి శ్రమించి తను అనుకున్న లక్ష్యాన్ని సాధించడం కోసం తీవ్రమైన ఒత్తిడిని ఎదురుకోవడమే కాకుండా కుటుంబ కలహాలను భరిస్తూ తనపై పెట్టిన కేసులను చేధిస్తూ పేరు మోసిన రాజకీయ పార్టీలను ఎదుర్కొని ఒంటరిగా నిలబడి గెలుపొందిన తీరు రాజకీయ చరిత్రను తలపిస్తుందన్నారు. ప్రస్తుత దేశ రాజకీయాల్లో ప్రజలను ఆకర్షించినంత సునాయసంగా ఓట్లను తమ వైపు మలుచుకోలేమనేది స్పష్టంగా తెలుస్తున్నప్పటికిని తమిళనాడు సీఎం విజయ్ జోసెఫ్ విషయంలో దానికి చరమగీతం పాడినట్లుగా కనిపించిందన్నారు. ముందస్తు ఊహించిన విధంగానే కేవలం ప్రజాసేవ కోసం వ్యక్తిగతంగా పెట్టుకున్న ఆదర్శవంతమైన పథకాలను ప్రజలకు లోతైన విధానంలో నమ్మకం విశ్వాసంతో కూడిన ధైర్యాన్ని కల్పించడంలో విజయ్ జోసెఫ్

- మిగతా 2లో..

## బాలికపై లైంగిక వేధింపులు

**కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు**

**హైదరాబాద్‌లోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు**

**బాలిక, ఆమె కుటుంబం తనను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారంటూ భగీరథ్ ఎదురు ఫిర్యాదు**

**ఇది తనపై జరుగుతున్న రాజకీయ కుట్ర అని ఆరోపించిన బండి సంజయ్**

**ఈ వ్యవహారంపై బీఆర్ఎస్, బీజేపీ మధ్య మొదలైన మాటల యుద్ధం**

**రెండు వర్గాల ఫిర్యాదులతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



5

## తెలంగాణలో రూ. 9,400 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ప్రధాని మోదీ

**ప్రధాని మోదీ చేతుల మీదుగా తెలంగాణలో రూ. 9,400 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభం**

**జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, టెక్స్‌టైల్ పార్కుకు శంకుస్థాపన**

**భారత్ 'రిఫార్మ్స్ ఎక్స్‌ప్రెస్' వేగంతో దూసుకెళ్తోందన్న ప్రధాని మోదీ**

**ఈ ప్రాజెక్టులతో కనెక్టివిటీ మెరుగుపడి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని హామీ**



5

## మోదీ పెద్ద మనసు కలవారని వాళ్లు చెబుతుంటారు ఆ పెద్ద మనసుతో సహకరించండి: మోదీకి రేవంత్ విజ్ఞప్తి

5

## మదర్స్ డే సందర్భంగా అమ్మల సేవలకు ఘన నివాళి

**తల్లుల త్యాగాలు సమాజానికి ఆదర్శం**

**జై భీమ్ సంస్థల ఫౌండర్ అండ్ చైర్మన్ బరిగల శివ**



3




## పోలీస్ పరువు పోగొట్టకండి

**పోలీస్ పతారా పట్టు కోల్పోతుంది**

**ఇంత జరిగినా బండి సంజయ్ అనుచరుల దాడులు మైనర్ బాలికపై మానసిక దాడులు చేస్తూనే ఉన్నారు**

**పోలీసులు ఆలస్యంగా కేసు కట్టిన విధానం స్టేషన్ వినాశనానికి దారితీస్తుంది**

**మైనర్ బాలికను పాడుచేసినోనికి వత్తాసు పలుకుతున్నారు**

**రాష్ట్రంలో చట్టం ఉన్నట్టా లేనట్టా : డాక్టర్ బరిగెల శివ**

2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# పోలీస్ పరువు పోగొట్టకండి

**పోలీస్ పతారా పట్టు కోల్పోతుంది**
**ఇంత జరిగినా బండి సంజయ్ అనుచరుల**
**దాడులు మైనర్ బాలికపై మానసిక దాడులు చేస్తూనే ఉన్నారు**
**పోలీసులు ఆలస్యంగా కేసు కట్టిన**
**విధానం స్టేషన్ వినాశనానికి దారితీస్తుంది**
**మైనర్ బాలికను పాడుచేసినోనికి వత్తాసు పలుకుతున్నారు**
**రాష్ట్రంలో చట్టం ఉన్నట్టా లేనట్టా : డాక్టర్ బరిగెల శివ**





**హైదరాబాద్(జై భీమ్ డెస్క్)**

మైనర్ బాలికకు జరిగిన అన్యాయాన్ని తీవ్రంగా పరిగణలోనికి తీసుకోవాల్సిన షేర్ బషీర్బాగ్ పోలీస్ అధికారులు మైనర్ బాలిక తల్లిదండ్రులతో కలిసి తనకు జరిగిన అన్యాయంపై న్యాయం కోరుతూ స్టేషన్కు వెళ్లి పెట్టిన పిటిషన్ పై సుదీర్ఘమైన సమయం తీసుకొని 9 గంటలు వేధించి గత్యంతరం లేక కేసు కట్టిన తీరు రాష్ట్ర పోలీస్ శాఖ పతారను పూర్తిగా దెబ్బతీసే విధంగా ఉందని తీవ్రంగా హెచ్చరించారు. మరోవైపు ఏం బతుకులు రా నాయనా మీయి మైనర్ బాలికపై అసత్య ప్రచారాలు చేస్తున్నారంటూ తీవ్రంగా హెచ్చరించారు. బాధితురాలు తనకు జరిగిన అన్యాయానికి నష్టపరిహారంగా 50 వేల రూపాయలు డిమాండ్ చేసిందని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ బాధితురాలైన మైనర్ బాలిక కుటుంబీకులను మానసికంగా శారీరకంగా ఆర్థికంగా వేధించడం పట్ల పోలీస్ ఉన్నత అధికారులు తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉందన్నారు.బిజెపి స్పోక్స్ పర్సన్స్ మహిళా నేతలు మైనర్ బాలికకు జరిగిన అన్యాయం పట్ల ఎందుకు స్పందించడం లేదంటూ సూటిగా అడిగారు.మాట్లాడితే ఎదుటి వ్యక్తులపై విరుచుకుపడడం దురుసుగా మాట్లాడడం బూతులు తిట్టడం మినహాయిస్తే తెలంగాణ ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేనప్పటికిని చివరకు అధికార పదవిని అడ్డం పెట్టుకొని కేసు కట్టకుండా పైరవీ చేయడం మొదలుకొని సదరు మైనర్ బాలికపై భరించరాని అసత్య ప్రచారాలను చేయిస్తూ సభలపై నిజాయితీ మాటలు మాట్లాడడం అలా మాట్లాడుతున్న నాయకుల దైవ విశ్వాసానికి వదిలేయాలన్నారు.ముఖ్యంగా సామాన్యులు తప్పులకు పాల్పడితే లాకప్ డెత్ లు జరిగే విధంగా థర్డ్ డిగ్రీలు ప్రయోగిస్తూ విచక్షణ రహితంగా రోజుల తరబడి స్టేషన్ లో పెట్టుకొని కొట్టే కొంతమంది పోలీసులు బండి సంజయ్ కుమారుని విషయంలో ఎందుకు అలాంటి ఆదర్శవంతమైన పద్ధతిని పాటించలేకపోతున్నారో తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.ఒక మైనర్ బాలికకు బండి సంజయ్ కుమారుడు బండి సాయి భగీరథ్ రూపంలో జరిగిన భరించరాని అన్యాయానికి న్యాయం చేయమని పోలీసులను కోరితే రాజకీయ నాయకులు గిట్టని వాళ్లు తన కుటుంబంపై చేస్తున్న దుష్ప్రచారం అంటూ కేంద్రమంత్రి మాట్లాడడం దానికి కొంతమంది తన అనుచరులు అరాచక శక్తులుగా మారి వెంటనే మైనర్ బాలికలను అపహస్యం చేస్తూ సోషల్ మీడియాలలో పోస్ట్ పెడుతుండడం పట్ల సైబర్ క్రైమ్ పోలీసులు హైదరాబాద్ సిటీ పోలీసులు ఎందుకు పట్టించుకోవడం లేదంటూ సూటిగా అడిగారు.నేరాలు చేయడానికి అధికార పదవులు ఉంటే సరిపోతుందా అంటూ ఎద్దేవా చేశారు.నేరం జరిగిన విధానాన్ని పరిమితి ఆధారంగా పరిగణలోనికి తీసుకొని అవసరమైతే ఫాస్ట్ ట్రాక్ ఆధారంగా కేసును విచారణ చేయాల్సిన పోలీసులు కేసు కట్టిన విధానమే దుర్మార్గంగా ఉన్నప్పుడు బాధితురాలైన మైనర్ బాలికకు ఏ విధంగా సహాయపడగలరని సూటిగా అడిగారు.రాష్ట్ర మహిళా కమిషనర్ ఏం చేస్తున్నట్లు నిలదీశారు.రాష్ట్ర మహిళా సేఫ్టీ పోలీస్ అథారిటీ స్పందన తెలియజేయకపోవడం బాధాకరంగా ఉందన్నారు.మొత్తం మీదుగా బండి సంజయ్ కేంద్ర మంత్రి పదవిని ఉపయోగించుకొని మైనర్ బాలికను అకారణంగా మోసం చేసి తప్పించుకు తిరుగుతున్న తన కుమారుడు బండి సాయి భగీరథ్ ను కాపాడడం కోసం వ్యక్తిగత విజ్ఞతను పక్కనపెట్టి ఇంతలా దిగజారడం రాష్ట్ర పోలీస్ శాఖ పై ప్రజల్లో తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తుందన్నారు.ప్రజలేమో న్యాయం కావాలని పోరాటం చేస్తుంటే మంత్రి రూపంలో అనుచరులు తీవ్రమైన మానసిక దాడులకు పాల్పడుతుంటే రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కనీసం పర్యవేక్షణ లేకపోవడం, కనీసం చర్యలు లేకపోవడం వికారంగా ఉందన్నారు.ప్రజల మేలు కోరుకునే రాష్ట్ర పోలీస్ శాఖ పతారాను పూర్తిగా దెబ్బ తీసుకునే విధంగా మైనర్ బాలికకు జరిగిన అన్యాయం పట్ల చూపిస్తున్న అశ్రద్ధ స్పష్టంగా తెలియజేస్తుందన్నారు.పోలీస్ శాఖలో ఎన్కౌంటర్ స్పెషలిస్ట్ లాంటి అధికారులు రాష్ట్రంలో ఉన్నతాధికార పదవులలో ఉంటుండగా మైనర్ బాలికకు జరిగిన అన్యాయం పట్ల నోరు మెదపకపోవడం పోలీసు వృత్తి పట్ల వాళ్లకున్న అసలైన మహిళలలపై వాళ్ళకున్న భక్తిశ్రద్ధలను బయటపెడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మల్కాజిగిరి సీపి సుమతి రెడ్డి ఐపీఎస్ మహిళా రక్షణ పట్ల చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధను రాష్ట్రంలో అన్ని పోలీస్ కమిషనరేట్ పరిధిలో విస్తరింపజేస్తూ మహిళలను యువతీలను కాపాడాల్సిన బాధ్యత పోలీస్ శాఖ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం మరింత బలపరచాలని సూచించారు.కేవలం ఒక్క సీపీ సుమతి రెడ్డి ఐపీఎస్ రాష్ట్ర పరిధిలోనే కాకుండా దేశ పరిధిలో చర్చించుకునే విధంగా మహిళలకు రక్షణను, భద్రతను కల్పించే విధంగా చొరవ చూపిస్తుంటే మైనర్ బాలికపై జరిగిన దారుణాన్ని మాత్రం ఇతర పోలీసు అధికారులు వెనుకేసుకొస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.దీన్ని బట్టి చూస్తే తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ చట్టం బలిసినోనికి ఒకరకంగా బక్క పలుసనోనికి మరోరకంగా పనిచేస్తుందని తీవ్రంగా విమర్శించారు.తప్పు చేసిన వాడు ఎంతటి వాడైనా చట్టం నుండి న్యాయం నుండి తప్పించుకోలేడన్నది వాస్తవమని నిరూపించిన రోజునే తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ అధికారులకు పోలీస్ శాఖకు పతారా పెరుగుతుందని దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖకు ఉన్న ప్రత్యేకమైన గుర్తింపును తగ్గించుకోకూడదని గుర్తు చేశారు.తక్షణమే బండి సాయి భగీరథ్ ను అరెస్టు చేసి న్యాయస్థానంలో ప్రత్యక్ష పరచాలని డిమాండ్ చేశారు.మైనర్ బాలికకు అన్యాయం చేస్తే ఎవ్వరికి పుట్టగతులుండవంటూ హెచ్చరించారు.

# సీఎం పీఠంమెక్కిన దళపతి

మొదటి పేజీ తరువాయి









సఫలీకృతులైనందునే ప్రజలు విజయ్ నాయకత్వాన్ని అధికారాన్ని పొందుకునేంతగా బలపరచారని తెలియజేశారు.అన్ని రాష్ట్రాల్లో ప్రమాణ స్వీకారం అనుకున్న సమయాలకు పూర్తయినప్పటికిని కర్ణాటకలో మాత్రం ఆలస్యం కావడానికి విజయ్ చేసిన ఒకే ఒకప్రకటన కారణమన్నారు.తను సీఎం కాకపోయినాపర్వాలేదు గాని రాష్ట్రాన్ని మాత్రం మతాలు కులాల కింద విడదీస్తూ బిజెపితో మాత్రం పొత్తు పెట్టుకోలేనని ప్రకటించడం మూలాన్నే ముఖ్యమంత్రి పదవికి అన్ని అర్హతలు కలిగి రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకొనుటకు కావలసిన బలనిరూపణ ఉన్నప్పటికిని కేంద్ర ప్రభుత్వం తమిళనాడు రాష్ట్రాన్ని రాజకీయాల పాలు చేసిందని గుర్తు చేశారు.అధికారం కోసం సిద్ధాంతాలను వదులుకోలేనని అవసరమైతే ముఖ్యమంత్రి పదవినైన వదులుకుంటాను గాని తన సిద్ధాంతాలను మాత్రం వదిలిపెట్టే ప్రసక్తే లేదని సవాల్ చేసిన యువ నేత విజయ్ జోసెఫ్ అధికారికంగా వేసిన మొదటి అడుగులు రాష్ట్ర రాజకీయాలనే కాదు దేశ రాజకీయాలను ప్రభావితం చేసేలా ఉన్నాయని కితాబిచ్చారు.భారతదేశంలో ప్రజాస్వామ్యం ఎంతలా అవమానించబడుతుందో దేశ ప్రజలు ఒక్కసారిగా గమనించాలని గుర్తుకు చేశారు.గతంలో కేవలం ఇద్దరి ఎమ్మెల్యేలతోనే మణిపూర్ లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బిజెపి ప్రజాస్వామ్య విలువలను దిగజార్చిందని గుర్తుకు చేశారు.అదేవిధంగా అదే సమయంలో సరైన బలం లేకుండానే కర్ణాటకలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన యడ్యూరప్ప నాయకత్వాన్ని కేంద్ర ప్రభుత్వం బలపరిచిన విషయం మర్చిపోవద్దన్నారు.అర్ధరాత్రి మూడు గంటలకు ఎమ్మెల్యేల మద్దతు లేకుండానే మహారాష్ట్రలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన పద్నవిస్ నాయకత్వాన్ని బలపరిచిన బిజెపి ప్రస్తుత కర్ణాటక రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో 108 స్థానాలతో ఒంటరిగా గెలిచి అఖండ విజయాన్ని సాధించిన విజయ్ జోసెఫ్ అధికార ప్రమాణస్వీకారాన్ని వాయిదాల రూపంలో బలనిరూపణ చేసుకోవాలంటూ గవర్నర్చే ఒత్తిడి చేయించడం అవమానకరమన్నారు.విజయ్ జోసెఫ్ అఖండ విజయం సాధించిన తర్వాత చర్చ్ ప్రాంగణంలోనికి వెళ్లి మోకాళ్లపై నడుస్తూ దేవునికి ప్రార్థన చేసుకున్న విషయాన్ని రాష్ట్ర ప్రజలు ఎంతో గర్వంగా ఫీలయ్యారని గుర్తు చేశారు.దాన్ని బట్టి చూస్తే కర్ణాటక రాష్ట్రంలో మతవిద్వేషాలు గాని మతరాగద్వేషాలు గాని మత బోధకులకు ఇబ్బందులు గాని ఇకపై ఉండవు అని అన్ని మతాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రజల రక్షణకు పాటుపడే విధంగా ముందస్తుగానే కర్ణాటక ప్రజలకు సాంకేతాన్ని తెలియజేసిన విజయ్ జోసెఫ్ ఆలోచన అద్భుతం అని కొనియాడారు.ఎంతో ప్రాధాన్యతను సంతరించుకునే విధంగా తన ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం జరిగిన విధానం గుర్తుకు చేస్తుందని తెలిపారు.ఏ నాయకుడైనా అధికారం దక్కేంతవరకు ఒకలా అధికారం అధిరోహించాక మరోకల ప్రవర్తిస్తున్నారన్నది నేటి దేశ రాజకీయాలను పరిశీలిస్తుండగా స్పష్టంగా అర్థం అయిపోతుందని తెలుపుతూ తమిళనాడు నూతన సీఎం విజయ్ జోసెఫ్ విషయంలో అది సంభవించబోదని ప్రజలకు హామీ ఇచ్చారు.విజయ్ జోసెఫ్ ఎంతో కష్టపడి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నాడని ప్రజల నమ్మకాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా సమర్థవంతమైన ప్రజాసేవ పరిపాలన అందించగలరని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. తమిళనాడు రాష్ట్రంలో ఆర్థిక వనరుల విషయానికి వస్తే ప్రజలను పన్నుల రూపంలో ఇబ్బంది పెట్టకుండా ముందస్తుగానే ఉచిత విద్యుత్ సరఫరాపై సంతకం చేయడం నూతన సీఎం నిజాయితీని ప్రజల్లో బలపరిచిందని తెలిపారు.రెండవదిగా యాంటీ ర్యాగింగ్ టాస్క్ ఫోర్స్ దస్త్రంపై సంతకం చేయడం యువత ప్రాణ రక్షణకు పునాదులు వేసినట్లుగా ఉందన్నారు.మూడవదిగా భారత దేశవ్యాప్తంగా మహిళలకు జరుగుతున్న తీవ్ర అన్యాయం పట్ల సినీ నాయకునిగా ఎన్నో విషయాలను గుర్తించిన విజయ్ జోసెఫ్ మహిళా రక్షణకు ప్రత్యేక దళం దస్త్రంపై మూడవ సంతకం చేయడం తమిళనాడు రాష్ట్ర మహిళలను రక్షణ వలయంలోనికి తీసుకు వచ్చినవారయ్యారని అభినందించారు.సినిమాలు వేరు రాజకీయాలు వేరు అని తెలిసినప్పటికిని ఇప్పటివరకు ఒకరకంగా ఇప్పటినుండి మరోరకంగా మన జీవిత ప్రణాళికలను సిద్ధం చేసుకుంటూ తమిళనాడు రాష్ట్రాన్ని తమిళనాడు రాజకీయాలను విలువలతో కూడిన విధంగా దేశానికి అందించగలరని బలంగా విశ్వసిస్తున్నామన్నారు.నూతన సీఎంగా విజయ్ జోసెఫ్ ప్రమాణస్వీకారం చేశారో లేదో అప్పుడే సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి మార్కండేయ కట్జు మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్ర రాజకీయాల్లో ప్రజలకు నిరాశ తప్పదంటూ తమిళనాడు ఎదుర్కొంటున్న భారీ సామాజిక ఆర్థిక సమస్యలను ఎలా పరిష్కరించాలో తెలియని కేవలం సినిమా నటుడు ప్రజాకర్షణ నాయకుడు అయినా విజయ్ ఈరోజు తమిళనాడు రాష్ట్రానికి కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం పట్ల ఉద్దేశపూర్వకంగా విరుచుకుపడుతూ నూతన సీఎం విదూషకుడని సంబోధిస్తూ విజయ్ వల్ల తమిళనాడు త్వరలోనే భ్రమల నుండి బయటపడి నిరాశ చెందుతుందని విమర్శించడం తన అజ్ఞానానికి అవివేకానికి అనైతిక పరిజ్ఞానానికి నిదర్శనంగా ఉందని తీవ్రంగా హెచ్చరించారు.ఈ మాజీ న్యాయమూర్తికి పశ్చిమ బెంగాల్ విధ్వంసాలు కనబడకపోవడం పట్ల కళ్ళులేని కబోది మాటలు మాట్లాడుతున్నట్లుగా మాజీ న్యాయమూర్తి మాటలపై ఘాటుగా స్పందించారు.విజయ్ జోసెఫ్ సినిమా నటుడు మాత్రమే కాదని సినిమా ఆకర్షణతో ప్రజలను మెప్పించలేదని తనకున్న వ్యక్తిగత పలుకుబడిని ప్రజలను విశ్వాసంతో ముంచేత్తాడని అందువల్లనే ఇంతటి అఖండ విజయం సాధ్యమైందని మాజీ న్యాయమూర్తి గుర్తించకపోవడం తన విమర్శలను త్వరలో నూతన సీఎం విజయ్ జోసెఫ్ తిప్పి కొట్టే విధంగా రాష్ట్ర ప్రజలకు సేవ చేసి మాజీ న్యాయమూర్తి విమర్శలు గుప్పించిన ఆర్థిక సామాజికతను అభివృద్ధి పరిచి నిరూపించి చూపిస్తాడని ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటక నూతన రాష్ట్ర పరిపాలనలో విజయ్ జోసెఫ్ ఆరాటాలకు ఆర్భాటాలకు పోకుండా అవినీతిని అంతమొందించి పరిపాలన చేయగలిగితే తమిళనాడు నూతన సీఎం సక్సెస్ మార్గాన్ని ఎంచుకున్న వారవుతారని పేర్కొన్నారు.

**అంబేద్కర్ ఆశయ సాధకుడిగా...**
**జై భీమ్ నినాదాన్ని బలపరుస్తున్న సీఎం విజయ్ జోసెఫ్**

విజయ్ జోసెఫ్ రాజకీయ ప్రస్థానం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలతో మొదలైందన్న సంగతిని ఎవరు మర్చిపోవద్దన్నారు.రాజ్యాంగంపై తనకున్న గౌరవమే తనను రాజకీయ నాయకునిగా ప్రవేశపెట్టిందని పలు సందర్భాల్లో విజయ్ పలికిన వాక్యాలను జ్ఞాపకం చేశారు.దేశాన్ని పాలిస్తున్న నాయకులందరూ రాష్ట్ర పరిధిలో రాజకీయ శక్తులుగా ఎదిగాకనే కేంద్ర పరిధిలో మంత్రులుగా రాజకీయ నాయకులుగా ఎదిగారని గుర్తుకు చేస్తూ తమిళనాడు ప్రజలు తనకు బహుకరించిన ఇంత గొప్ప పదవిని దుర్వినియోగపరచకుండా భారత రాజ్యాంగాన్ని అనుసరిస్తూ రాష్ట్ర పరిధిలో రాజ్యాంగ ఫలాల ప్రజా సేవలు ఏ విధంగా ఉంటాయో చేసి చూపించే విధంగా ప్రమాణ స్వీకారం చేసిన తొలి సంతకాలతోనే విజయ్ జోసెఫ్ నిరూపించుకున్నారని దేశ ప్రజలకు కొత్తరకమైన రాజకీయాలను అందించే విధంగా తమిళనాడు రాష్ట్ర ప్రజలకు సేవలు చేయబోతున్నాడని అభినందించారు.తమిళనాడు రాష్ట్రంలో బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగ విలువలు బలంగా కొనసాగుతాయని ఇకపై ఎవ్వని ఆగడాలు సాగవని మరొకసారి హెచ్చరించారు.ఒంటరి పోరును ఎంత బలంగా నిలుపుకున్నాడో ఒంటరి సేవను కూడా అంతే బలంగా నిలుపుకోగలడనే దృఢమైన విశ్వాసం బలమైన సంకల్పం కర్ణాటక ప్రజలకు కొత్త సీఎం విజయ్ జోసెఫ్ పైన ఉన్నదని బలంగా విశ్వసిస్తున్నామన్నారు.రాష్ట్ర పరిధిలోనే నిధుల సేకరణకు బలమైన కృషి చేస్తూ రాష్ట్ర పరిపాలన అభివృద్ధిని బలోపేతం చేయడానికి విజయ్ జోసెఫ్ తనకు కలిగిన బలమైన ఆయుదం భారత రాజ్యాంగాన్ని చేత పట్టుకొని రాష్ట్రాన్ని నెమ్మది నెమ్మదిగా అభివృద్ధి పథంలోనికి నడిపించగలరని రాష్ట్ర ప్రజలే కాదు దేశ ప్రజలు ఎంతో ఆతృతంగా ఎదురుచూస్తున్నారని తెలిపారు.తమిళనాడు రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ అధికార యంత్రంగాలు ఉన్నపాటుగా సీఎంకు సహకారం అందించి రాష్ట్ర ప్రజల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రజల నైతిక విలువల కోసం నూతన సీఎం చేపట్టబోతున్న సంక్షేమ పథకాల అభివృద్ధి కోసం సహకరించి యావత్ భారతదేశంలో కర్ణాటక రాష్ట్రాన్ని నూతన చరిత్ర పుటల్లో నిలిచే విధంగా సహాయపడాలని కోరారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ఎంత బలంగా విశ్వసిస్తే ఇంతటి విజయాలు వరిస్తాయో తమిళనాడు సీఎం విజయ్ జోసెఫ్ చక్కటి ఆదర్శవంతుడని దేశ ప్రజలకు సమాధానమిచ్చారు.



# మదర్స్ డే సందర్భంగా అమ్మల సేవలకు ఘన నివాళి

**తల్లుల త్యాగాలు సమాజానికి ఆదర్శం**
**జై భీమ్ సంస్థల ఫౌండర్ అండ్ చైర్మన్ బరిగల శివ**



**హైద్రాబాద్, 10 మే 2026 (జై భీమ్ న్యూస్)**

ప్రపంచవ్యాప్తంగా ఆదివారం మదర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. తల్లుల ప్రేమ, త్యాగం, సేవలను స్మరించుకుంటూ ప్రజలు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు తమ తల్లులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రేమాభిమానాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలు, కళాశాలలు, సామాజిక సంస్థలు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాయి. విద్యార్థులు తల్లుల గొప్పతనాన్ని వివరిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు నిర్వహించారు. పలువురు యువత తమ తల్లులకు పుష్పగుచ్ఛాలు, బహుమతులు అందజేసి ఆనందం పంచుకున్నారు. సోషల్ మీడియాలో కూడా మదర్స్ డే సందడి కనిపించింది. ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, సినీ ప్రముఖులు తమ తల్లులతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ప్రత్యేక సందేశాలు పోస్ట్ చేశారు. కుటుంబ వ్యవస్థను నిలబెట్టేది తల్లులేనని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా జై భీమ్ సంస్థల ఫౌండర్ అండ్ చైర్మన్, అమ్మ ప్రేమకు ప్రపంచంలో ఎలాంటి ప్రత్యామ్నాయం లేదని అన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం తల్లులు చేసే త్యాగాలు అమూల్యమైనవని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ తల్లిని గౌరవిస్తూ ఆమె ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. సమాజ నిర్మాణంలో తల్లుల పాత్ర అత్యంత కీలకమని, మదర్స్ డే సందర్భంగా ప్రతి కుటుంబం తల్లుల సేవలను గుర్తు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. "మాతృదేవోభవ" అనే భారతీయ సంస్కృతి తల్లికి ఉన్న గొప్ప స్థానం తెలియజేస్తుందని చెప్పారు. ఇంటి బాధ్యతలతో పాటు ఉద్యోగాలు, వ్యాపారాలు నిర్వహిస్తూ కుటుంబాలకు అండగా నిలుస్తున్న తల్లుల సేవలు అమూల్యమని పలువురు మహిళా సంఘాల నాయకులు అభిప్రాయపడ్డారు. నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ కుటుంబం, సమాజ అభివృద్ధికి తోడ్పడుతున్నారని పేర్కొన్నారు. మదర్స్ డే సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించగా, అనేక కుటుంబాలు కలిసి వేడుకలను జరుపుకున్నాయి. తల్లి చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ ప్రతి రోజూ ఆమెకు గౌరవం ఇవ్వాలని పలువురు ఆకాంక్షించారు.

# వేసవి శిబిరాలతో విద్యార్థుల ప్రతిభ వికాసం

**వరంగల్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో సమ్మర్ క్యాంపులు ప్రారంభం**




**వరంగల్, 10 మే 2026(జై భీమ్ న్యూస్) :**

వరంగల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రతిభా వికాసం, నైపుణ్యాల పెంపు మరియు సృజనాత్మకత అభివృద్ధి లక్ష్యంగా ప్రత్యేక సమ్మర్ క్యాంపులు నిర్వహించనున్నారు. వేసవి సెలవులను విద్యార్థులు సద్వినియోగం చేసుకునే విధంగా పాఠ్యేతర కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ ఈ శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలోని 11 పీఎం శ్రీ పాఠశాలల్లో మే 11 నుండి మే 25 వరకు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు శిబిరాలు కొనసాగనున్నాయి. ఈ క్యాంపుల్లో విద్యార్థులకు ఆటలు, యోగా, డ్రాయింగ్, స్పీకింగ్ స్కిల్స్, రీడింగ్, మ్యాథ్స్, సైన్స్ తదితర అంశాల్లో శిక్షణ అందించనున్నారు. విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు వారి సృజనాత్మకతను వెలికితీయడం ఈ శిబిరాల ప్రధాన ఉద్దేశమని అధికారులు పేర్కొన్నారు. అదేవిధంగా, వరంగల్ జిల్లాలో ఎస్ఎస్సిలో ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం కూడా ప్రత్యేక సమ్మర్ క్యాంపులను నిర్వహించనున్నారు. పీఎం శ్రీ పాఠశాలల ఆధ్వర్యంలో జిహెచ్ఎస్ నరేంద్రనగర్ మరియు జెడ్పిహెచ్ఎస్ (బాలికలు) నర్సంపేట పాఠశాలల్లో మే 12 నుండి జూన్ 3 వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ శిబిరాలు నిర్వహించబడనున్నాయి. ఈ ప్రత్యేక శిబిరాల ద్వారా విద్యార్థులకు రిమీడియల్ క్లాసులు, ప్రత్యేక బోధనతో పాటు మానసిక ప్రోత్సాహం కూడా అందించనున్నారు. శిబిరాల నిర్వహణ కోసం ప్రతి పాఠశాలకు అవసరమైన విద్యా సామగ్రి, క్రీడా వస్తువుల కొనుగోలుకు నిధులు కేటాయించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారులు తెలిపారు. శిబిరాల నిర్వహణలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలోని విద్యార్థులు ఈ సమ్మర్ క్యాంపులను సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి బి. రంగయ్య నాయుడు, ఎఎంఓ సుజన్ తేజ సంయుక్త ప్రకటనలో కోరారు.

# విద్యావంతులు సామాజిక సేవలో భాగస్వాములు కావాలి : ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి

**హసన్‌పర్తిలో 1989-90 పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా ఉచిత వైద్య శిబిరం**
**300 మందికి ఈసీజీ, 2డీ ఎకో, షుగర్, బీపీ, కంటి పరీక్షలు**
**మానసిక వ్యాధితో బాధపడుతున్న సహ విద్యార్థికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థుల సేవా స్ఫూర్తి ప్రశంసనీయం**




**హసన్‌పర్తి, 10 మే 2026 (జై భీమ్ న్యూస్)**

సమాజంలో విద్యావంతులుగా ఎదిగిన ప్రతి ఒక్కరూ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని సమాజానికి తమ వంతు సేవ చేయాలని కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి పిలుపునిచ్చారు. హసన్‌పర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989-90 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఏసిపి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సమస్యకు ప్రభుత్వం వైపు మాత్రమే చూడకుండా, సమాజంలోని విద్యావంతులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, సామాజిక చైతన్యం కలిగిన వ్యక్తులు ఒక వేదికపైకి వచ్చి సేవా కార్యక్రమాలు చేపట్టడం ఎంతో అవసరమన్నారు. సమాజం మనకు ఎంతో ఇచ్చిందని, తిరిగి సమాజానికి సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. ప్రతి ఒక్కరిలో సేవాభావం పెంపొందాలని, చిన్న చిన్న సేవా కార్యక్రమాల ద్వారా కూడా ఎంతోమంది జీవితాల్లో మార్పు తీసుకురావచ్చని అన్నారు. ముఖ్యంగా తమతో కలిసి చదువుకున్న సహ విద్యార్థి మానసిక వ్యాధితో బాధపడుతుండగా, అతనికి మెరుగైన వైద్యం అందిస్తూ తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడానికి 1989-90 ఎస్సెస్సీ బ్యాచ్ సభ్యులు చేస్తున్న కృషి నిజంగా అభినందనీయమని కొనియాడారు. స్నేహం, మానవత్వం, సేవా దృక్పథం కలిస్తే సమాజంలో ఎన్నో మంచి మార్పులు తీసుకురావచ్చని పేర్కొన్నారు. ఐకమత్యంతో ముందుకు సాగితే అసాధ్యం అనేది ఏదీ ఉండదని, పూర్వ విద్యార్థులు కలసికట్టుగా చేస్తున్న ఈ సేవా కార్యక్రమాలు ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తాయని ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గ్రామ ప్రజలకు విస్తృత స్థాయిలో వైద్య సేవలు అందించారు. దాదాపు 300 మందికి ఈసీజీ, 2డీ ఎకో, షుగర్, బీపీ, కంటి పరీక్షలతో పాటు పలు రకాల సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య నిపుణులు ప్రజలకు ఆరోగ్య సూచనలు అందించడంతో పాటు అవసరమైన వారికి మందులు కూడా పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను వినియోగించుకున్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన అతిథులను నిర్వాహకులు శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, డాక్టర్ రవితేజ, ఎస్సై సుజిత్ రెడ్డి, పరమేశ్వరాచారి, సయ్యద్ అహ్మద్, ఎలుక రాజు సదానందం, రాజ్‌కుమార్, అరెల్లి వెంకటస్వామి, చాతల సదానందం, యుగంధర్, గుడికందుల సురేష్, బొనగాని రమేష్, సిరిమల్లె శ్రీనివాస్, నాగేందర్, శోభ, భవాని తదితరులు పాల్గొన్నారు.

# డెహ్రాడూన్‌లో ఘోర ప్రమాదం.. అనకాపల్లికి చెందిన ఆర్మీ జవాన్ దుర్మరణం

**అనకాపల్లి, జై భీమ్ న్యూస్**

విధి నిర్వహణలో జరిగిన ఘోర ప్రమాదంలో భారత సైన్యానికి చెందిన ఓ తెలుగు జవాన్ ప్రాణాలు కోల్పోయారు. అనకాపల్లి మండలం వెంకుపాలెం గ్రామానికి చెందిన రాపేటి పూర్ణచంద్రశేఖర్ (37) శుక్రవారం రాత్రి డెహ్రాడూన్‌లో మరణించారు. ఆయన ఆర్మీలో నాయక్‌గా పనిచేస్తున్నారు. ఈ ఘటన ఆయన స్వగ్రామంలో, కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, శుక్రవారం రాత్రి పూర్ణచంద్రశేఖర్ ట్రక్కులో విధులకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఒక చోట ఆర్చి ఒక్కసారిగా కూలిపోవడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలుస్తోంది. ఈ దుర్ఘటనలో నాగాలాండ్‌కు చెందిన మరో సైనికుడు కూడా మరణించినట్లు సమాచారం. అయితే, ప్రమాదం జరిగిన తీరుపై సైన్యం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. పూర్ణచంద్రశేఖర్‌కు భార్య గ్రేసి, ఐదేళ్ల కుమారుడు, రెండేళ్ల కుమార్తె ఉన్నారు. కేవలం నెలన్నర క్రితమే ఆయన తన కుటుంబాన్ని డెహ్రాడూన్‌కు తీసుకెళ్లారు.

# ప్రజల సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యం : జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**రెవెన్యూ డివిజన్ స్థాయిలో "ప్రజావాణి" కార్యక్రమం సమర్థవంతంగా అమలు చేయాలి**
**ప్రజల వినతులపై తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు**

**వరంగల్, 10 మే 2026(జై భీమ్ న్యూస్)**

ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజావాణి కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఈ మేరకు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆమె పలు కీలక సూచనలు చేశారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఆదేశాల మేరకు డివిజన్ స్థాయిలో కూడా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఇప్పటివరకు జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజావాణితో పాటు ఇకపై రెవెన్యూ డివిజన్ స్థాయిలో కూడా కార్యక్రమం నిర్వహించడం ద్వారా ప్రజలకు మరింత సౌలభ్యం కలగనుందని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా స్థాయి సమస్యలను జిల్లా కేంద్రంలో స్వీకరిస్తారని, వివిధ మండలాలకు చెందిన ప్రజలు తమ డివిజన్ పరిధిలోని ఆర్డీవో కార్యాలయాల్లో నిర్వహించే ప్రజావాణిలో పాల్గొని తమ వినతులు సమర్పించవచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు జిల్లా కేంద్రానికి రావాల్సిన ఇబ్బందులు తగ్గించేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజల సమస్యలను స్థానిక స్థాయిలోనే పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. అలాగే ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. ప్రజావాణికి వచ్చే ప్రతి వినతిని సంబంధిత అధికారులు బాధ్యతాయుతంగా స్వీకరించి, తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా స్థాయి అధికారులు జిల్లా కేంద్రంలో జరిగే ప్రజావాణికి, డివిజన్ స్థాయి అధికారులు ఆయా డివిజన్ కేంద్రాల్లో జరిగే కార్యక్రమాలకు తప్పనిసరిగా హాజరుకావాలని స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతుల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

# మృతుల కుటుంబాలకు అరూరి పరామర్శ



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

మండల కేంద్రానికి చెందిన మాజీ ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్ (పీఎస్ఓ ) గడ్డం శ్రీనివాస్ తల్లి గడ్డం భాగ్యమ్మ,మాజీ సర్పంచ్ పల్లకొండ సురేష్ తండ్రి పల్లకొండ సమ్మయ్యలు ఇటీవల మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ మృతుల కుటుంబాలను పరామర్శించారు.అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బరిగెల ఈసాక్,మొలుగురి బాబు పరామర్శించారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ గడ్డం రఘువంశీ గౌడ్, పున్నెల్ సర్పంచ్ ఉస్మాన్,బిఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్‌కు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యం

**శాయంపేటలో 220/132/33 కెవి విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు**






**వరంగల్, 10 మే 2026(జై భీమ్ న్యూస్)**

సంగెం మండలం శాయంపేటలో ఆదివారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ విధానంలో నిర్వహించిన కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ 220/132/33 కెవి విద్యుత్ ఉపకేంద్రంతో పాటు 132 కెవి ఉపకేంద్రం, 132 కెవి విద్యుత్ లైన్లు మరియు 50 ఎంవీఏ--33/11 కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్‌కు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు ఈ విద్యుత్ ఉపకేంద్రం ఎంతో కీలకంగా ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల్లో విద్యుత్ సరఫరా ప్రధానమైనదని పేర్కొన్న కలెక్టర్, ఈ ఉపకేంద్రం ద్వారా పరిశ్రమలకు మెరుగైన విద్యుత్ అందించడంతో పాటు భవిష్యత్ పారిశ్రామిక అవసరాలను కూడా తీర్చగల సామర్థ్యం ఏర్పడుతుందని అన్నారు. అలాగే ఈ ఉపకేంద్రం ప్రారంభం ద్వారా వరంగల్ జిల్లాతో పాటు కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ ప్రాంతానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుందని, తక్కువ వోల్టేజ్ సమస్యలు మరియు ఇతర విద్యుత్ అంతరాయాలు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) వైవి గణేష్, జిల్లా పరిషత్ ప్రధాన కార్యనిర్వహణ అధికారి రామ్‌రెడ్డి, జోనల్ మేనేజర్ స్వామి, తెలంగాణ పారిశ్రామిక మౌలిక వసతుల సంస్థ అధికారులు, విద్యుత్ ప్రసార సంస్థ ప్రధాన ఇంజినీర్ నారాయణరెడ్డి, కార్యనిర్వాహక ఇంజినీర్ సంపత్‌రావు, సంగెం తహసీల్దార్ రాజ్‌కుమార్, సంబంధిత డిప్యూటీ ఇంజినీర్లు, సహాయ డివిజనల్ ఇంజినీర్లు, ఇతర విద్యుత్ శాఖ ఇంజినీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమం

**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**



**హన్మకొండ, 10 మే 2026(జై భీమ్ న్యూస్)**

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి ఆదివారం ఒక ప్రకటనలో కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రజల నుంచి వినతులు స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టేందుకు హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా, కుడా కార్యాలయం సమీపంలోని లిహనుమకొండ ఆర్డీవో కార్యాలయం మరియు పరకాల ఆర్డీవో కార్యాలయాల్లో కూడా ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఆయా కార్యాలయాల్లో రెవెన్యూ డివిజనల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. రెవెన్యూ డివిజన్ల పరిధిలోని ప్రజలు తమ సమస్యలను సంబంధిత ఆర్డీవో కార్యాలయాల్లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో వినిపించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# అమెరికాలో తెలంగాణ టెక్కీ హఠాన్మరణం

**అమెరికాలో తెలంగాణకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మృతి**
**గద్వాల వాసి సునీల్ కుమార్ (51) గుండెపోటుతో మరణం**
**ఫ్లోరిడాలోని టాంపాలో తన ఇంటి ఆవరణలోనే కుప్పకూలిన టెక్కీ**
**మూడేళ్ల క్రితం అమెరికాకు వెళ్లిన సునీల్**
**సునీల్ కు భార్య, ఇద్దరు కుమారులు**



**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

అమెరికాలోని తెలుగు సమాజంలో విషాదం చోటుచేసుకుంది. తెలంగాణకు చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. గద్వాల పట్టణానికి చెందిన జి. సునీల్ కుమార్ (51) ఫ్లోరిడాలోని టాంపా నగరంలో నివసిస్తున్నారు. రెండు రోజుల క్రితం ఆయన తన నివాసం ఆవరణలోనే ఒక్కసారిగా కుప్పకూలి అక్కడికక్కడే ప్రాణాలు విడిచినట్లు కుటుంబసభ్యులకు సమాచారం అందింది. వివరాల్లోకి వెళితే, సునీల్ కుమార్ ఓ ప్రముఖ ఐటీ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కొన్నేళ్లపాటు చెన్నైలో పనిచేసిన ఆయన, మెరుగైన అవకాశాల కోసం మూడేళ్ల క్రితం అమెరికాకు వెళ్లారు. ఇటీవలే ఆయన మరో కంపెనీకి మారినట్లు ఆయన చిన్ననాటి స్నేహితులు తెలిపారు. సునీల్ కుమార్ హఠాన్మరణ వార్త తెలియగానే గద్వాలలోని ఆయన కుటుంబ సభ్యులు, బంధువులు విషాదంలో మునిగిపోయారు. అమెరికాలోని ఆయన స్నేహితులు, తెలుగు సంఘాల ప్రతినిధులు బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

# అమెరికాలో హైదరాబాద్ యువతి విషాదాంతం


**ఫ్లోరిడాలో స్విమ్మింగ్ పూల్‌లో పడి హైదరాబాద్ యువతి వీణ మరణం**
**మృతదేహాలను స్వదేశానికి తరలించేందుకు ప్రభుత్వ సహాయం కోరిన వీణ కుటుంబం**
**లింగోజిగూడ డివిజన్ లో వీణ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి**




**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ఉన్నత చదువులు, ఉజ్వల భవిష్యత్తు కోసం అమెరికా వెళ్లిన తెలుగు యువతి అకాల మరణం చెందడం కుటుంబ సభ్యులను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఫ్లోరిడాలో హైదరాబాద్‌కు చెందిన యువతి ప్రమాదవశాత్తు మరణించింది. వివరాల్లోకి వెళ్తే, హైదరాబాద్‌లోని ఎల్బీ నగర్ నియోజకవర్గం లింగోజిగూడకు చెందిన వీణ, వర్జీనియాలో నివసిస్తున్నారు. ఫ్లోరిడాలో ఒక ఫంక్షన్‌కు హాజరయ్యేందుకు వెళ్లిన ఆమె, ప్రమాదవశాత్తు స్విమ్మింగ్ పూల్‌లో పడి మరణించారు. ఈ విషయం తెలియగానే ఆమె కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి వీణ కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు. వీణ మృతదేహాన్ని స్వదేశానికి తరలించేందుకు అవసరమైన సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

# మాతృ దినోత్సవం సందర్భంగా బెంగళూరులో మెడికవర్ మహిళా, శిశు ఆసుపత్రి ప్రారంభం

**బెంగళూరు. మే 10, జై భీమ్ న్యూస్ :**

100 పడకల అత్యాధునిక ఆసుపత్రిని ప్రముఖ నటి రుక్మిణి వసంత్ ప్రారంభించారు. ఈ ఆసుపత్రిలో ఒకేచోట లెవెల్- ఎన్ఐసియు , పిఐసియు, మెటర్నల్ ఐసియు, ఫీటల్ మెడిసిన్, రోబోటిక్ గైనకాలజీ సర్జరీ మరియు 24ఇ7 పీడియాట్రిక్ ఎమర్జెన్సీ సేవలు అందుబాటులో ఉన్నాయి. మెడికవర్ హాస్పిటల్స్ ఆదివారం రోజు బెంగళూరు నగరంలోని మహాదేవపురం నియోజకవర్గం వైట్‌ఫీల్డ్‌లోని హూడీ జంక్షన్‌లో మహిళలు మరియు పిల్లల కోసం ప్రత్యేకంగా రూపొందించిన 100 పడకల అత్యాధునిక ఆసుపత్రిని ప్రారంభించింది. తూర్పు బెంగళూరులో తల్లి మరియు శిశు ఆరోగ్య సేవలకు సమగ్రమైన మరియు ఉన్నత స్థాయి చికిత్సా అందించాలనే లక్ష్యంతో ఈ ఆసుపత్రిని ప్రారంభించారు. మాతృ దినోత్సవ వేడుకల్లో భాగంగా జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రముఖ కన్నడ మరియు బహుభాషా చిత్ర నటి రుక్మిణి వసంత్ ముఖ్య అతిథిగా పాల్గొని ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మెడికవర్ ఛైర్మన్ అనిల్ కృష్ణ, సీఈఓ హరికృష్ణ, అధికారులు, వైద్య నిపుణులు మరియు ఆహ్వానితులైన ప్రముఖులు హాజరయ్యారు. గత దశాబ్ద కాలంలో, వైట్‌ఫీల్డ్, హూడీ, వర్తూర్, ఐటీపీఎల్ కారిడార్, కే.ఆర్. పురం సహా తూర్పు బెంగళూరులో వేగవంతమైన నివాస మరియు వాణిజ్య అభివృద్ధి జరిగింది. దీని ఫలితంగా సమగ్ర మాతృ మరియు శిశు ఆరోగ్య సంరక్షణ సేవలకు డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలో, గర్భధారణ, పిండ వైద్యం, నవజాత శిశువుల ఇంటెన్సివ్ కేర్, పీడియాట్రిక్ ఎమర్జెన్సీ మెడిసిన్ మరియు పీడియాట్రిక్ క్రిటికల్ కేర్ సేవల కోసం ఒకే చోట చికిత్సా వ్యవస్థను అందించేలా ఈ ఆసుపత్రిని రూపొందించారు.

**ఆసుపత్రి ప్రారంభోత్సవం వెనుక ప్రత్యేక ఆఫర్**

బెంగళూరులో మెడికవర్ మహిళా మరియు శిశు ఆసుపత్రి ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని, మెడికవర్ హాస్పిటల్స్ గర్భిణీ తల్లుల కోసం ప్రత్యేక ప్యాకేజీలను ప్రవేశపెట్టింది. ఈ పరిమిత ప్రారంభ ఆఫర్‌లో భాగంగా, మొదటి 100 మంది రిజిస్ట్రెంట్లు సాధారణ ప్రసవానికి ?45,000 మరియు సి-సెక్షన్‌కు ?65,000 ప్యాకేజీలను పొందవచ్చు. నిపుణులైన ప్రసూతి సంరక్షణ, అధునాతన సౌకర్యాలు, నవజాత శిశు సంరక్షణ మరియు కరుణామయమైన సంరక్షణ సేవలతో, ఈ ఆసుపత్రి బెంగళూరులోని కుటుంబాలకు నాణ్యమైన తల్లి మరియు శిశు ఆరోగ్యాన్ని అందిస్తోంది. అధునాతన గర్భధారణ, నవజాత శిశువు మరియు పిల్లల సంరక్షణలో 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'గా నిలవనున్న ఈ ఆసుపత్రిలో ప్రసూతి వైద్యులు, పిండ వైద్య నిపుణులు, నియోనాటాలజిస్టులు, పీడియాట్రిక్ ఇంటెన్సివిస్టులు మరియు అనస్థీటిస్టులు సిబ్బందిగా ఉంటారు. గర్భధారణ నుండి ప్రసవం వరకు, నవజాత శిశు సంరక్షణ మరియు పిల్లల ఫాలో-అప్ వరకు, తల్లి మరియు బిడ్డకు నిరంతర సంరక్షణ మరియు సమన్వయం అందించబడుతుంది. ఈ సందర్భంగా డాక్టర్ జి. అనిల్ కృష్ణ మాట్లాడుతూ, "భారతదేశంలోని ప్రముఖ ఆరోగ్య సంరక్షణ కేంద్రాలలో బెంగళూరు ఒకటి. తల్లులు మరియు పిల్లల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా రూపొందించిన ఆసుపత్రిని ఈ నగరానికి అందించడం మాకు ఆనందాన్ని కలిగిస్తోంది. మేము నాణ్యత, సులభ ప్రాప్యత మరియు నమ్మకమైన చికిత్సా ఫలితాలకు ప్రాధాన్యత ఇస్తాము," అని అన్నారు. "వైట్‌ఫీల్డ్ మరియు పరిసర ప్రాంతాలలో మహిళలు, పిల్లల కోసం ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ సేవల డిమాండ్ నిరంతరం పెరుగుతోంది. ఈ ఆసుపత్రి ఈ ప్రాంత ప్రజలకు ఒక దీర్ఘకాలిక ఆరోగ్య సంరక్షణ నిబద్ధత" అని పి. హరికృష్ణ అన్నారు. ఆసుపత్రి ప్రారంభోత్సవంలో నటి రుక్మిణి వసంత మాట్లాడుతూ, "తల్లి ప్రేమ ప్రతి ఇంటి గుండెచప్పుడు లాంటిది. ఆ గుండెను కాపాడే ఇలాంటి ఆసుపత్రిని మన నగరంలో మాతృదినోత్సవం నాడు ప్రారంభించే అవకాశం లభించడం ఆనందంగా ఉంది" అని అన్నారు. ప్రారంభోత్సవంలో భాగంగా, బెంగళూరు తల్లులు చేతితో రాసిన 100 శుభాకాంక్షలతో కూడిన 'వాల్ ఆఫ్ విషెస్'ను ఆవిష్కరించారు. రుక్మిణి వసంత 101వ సందేశాన్ని జోడించారు. ఈ ఆసుపత్రిలో 23 వారాల గర్భధారణ వయస్సులోనే జన్మించిన శిశువులకు సంరక్షణ అందించగల కేచోట లెవెల్- ఎన్ఐసియు తీవ్ర అనారోగ్యంతో ఉన్న తల్లుల కోసం ప్రత్యేక మెటర్నల్ ఐసియు, పీడియాట్రిక్ ఎమర్జెన్సీ విభాగం, ఫీటల్ మెడిసిన్, ఫెర్టిలిటీ కేర్, వాటర్ బర్తింగ్ సౌకర్యాలు మరియు అత్యాధునిక రోబోటిక్ గైనకాలజీ సర్జరీ వ్యవస్థలు ఉన్నాయి. ఈ ఆసుపత్రి వైద్య బృందానికి డాక్టర్ ప్రవీణ్ వెంకటగిరి, డాక్టర్ లతీష్ కంబం, డాక్టర్ శివశంకర్ దిగ్గికర్, డాక్టర్ తేజీ ధావన్ మరియు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి నేతృత్వం వహిస్తున్నారు.

**మెడికవర్ హాస్పిటల్స్ గురించి:**


మెడికవర్ హాస్పిటల్స్ అనేది భారతదేశంతో సహా యూరప్‌లోని 12 దేశాలలో పనిచేస్తున్న ఒక అంతర్జాతీయ ఆరోగ్య సంరక్షణ సేవల సంస్థ. భారతదేశంలో, ఈ సంస్థ కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మరియు మహారాష్ట్ర రాష్ట్రాలలో మల్టీ-స్పెషాలిటీ ఆసుపత్రులు, మహిళలు మరియు పిల్లల ఆసుపత్రులు, క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లు మరియు ఒపిడి కేంద్రాలను నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా పి. హరికృష్ణ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, డాక్టర్ అనిల్ కృష్ణ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్, నటి రుక్మిణి వసంత్, డాక్టర్ సిద్ధారెడ్డి రీజినల్ డైరెక్టర్. డాక్టర్ ప్రవీణ్ మరియు ఆస్పత్రి సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# బగ్గుమన్న భోగేశ్వర ఆలయ రాజకీయాలు

**రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఇలాకాలోనే ఇంత దారుణమా?**
**భక్తుల విశ్వాసాలతో ఆటలు.. ప్రత్యేక పూజల పేరిట అక్రమ వసూళ్ల ఆరోపణలు**
**ఆలయ భూములు, ఆదాయ బుక్కులు, ఉద్యోగుల బదిలీలపై తీవ్ర అనుమానాలు.**
**ఎండోమెంట్ అధికారులు తక్షణమే స్పందించి విచారణ చేపట్టాలి.**

**వరంగల్, 10 మే 2026(జై భీమ్ న్యూస్)**

భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలిచిన భోగేశ్వర ఆలయం ప్రస్తుతం వివాదాల కేంద్రంగా మారిందనే ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతంలోనే ఆలయ వ్యవహారాలు ఈ స్థాయిలో వివాదాస్పదంగా మారడం భక్తులను ఆందోళనకు గురిచేస్తోంది. ఆలయంలో జరుగుతున్న ప్రత్యేక పూజలు, ధూప దీప నైవేద్యాల పేరుతో జరుగుతున్న వసూళ్లు, ఆదాయ రికార్డుల నిర్వహణ, ఉద్యోగుల బదిలీలు, ఆలయ భూముల వ్యవహారాలు ఇప్పుడు ప్రజల్లో అనేక అనుమానాలకు కారణమవుతున్నాయి. భోగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు, ధూప దీప నైవేద్యాల పేరుతో భక్తుల నుంచి భారీగా నగదు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ వసూళ్లకు అధికారిక రశీదులు ఇవ్వడం లేదని భక్తులు ఆరోపిస్తున్నారు. ఆలయ అధికారిక బిల్లు బుక్కుల ద్వారా కాకుండా నేరుగా కుండీల్లో డబ్బులు వేయిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో ఆలయానికి వచ్చే అసలు ఆదాయం ఎంత? అధికారిక లెక్కల్లో చూపిస్తున్న మొత్తం ఎంత? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భక్తులు సమర్పిస్తున్న కానుకలు, పూజల ద్వారా వచ్చే ఆదాయం పూర్తి స్థాయిలో ప్రభుత్వ ఖాతాల్లో నమోదు అవుతోందా లేదా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇక ఆలయ ఆదాయ రికార్డులు, బుక్కులు, లెక్కలను కొంతమంది కావాలనే తారుమారు చేస్తున్నారనే ఆరోపణలు పరిస్థితిని మరింత వివాదాస్పదంగా మారుస్తున్నాయి. అధికారిక ఆదాయానికి సంబంధించిన వివరాలు సక్రమంగా నిర్వహించడం లేదని, పలు అంశాల్లో లెక్కలు సరిపోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. భోగేశ్వర ఆలయంలో హుండీ ఆదాయం, ప్రత్యేక పూజల ద్వారా వచ్చిన నగదు, విరాళాలు, ఆలయ ఆస్తుల ఆదాయం వంటి అంశాలపై పూర్తి స్థాయి ఆడిట్ నిర్వహించి ప్రజలకు వెల్లడించాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. ప్రతి నెల ఆదాయ-వ్యయ వివరాలను పత్రిక రూపంలో విడుదల చేయాలని కోరుతున్నారు. ఆలయంలో ఇటీవల జరిగిన ఉద్యోగుల బదిలీలు కూడా ఇప్పుడు పెద్ద చర్చకు దారితీశాయి. అనుకూలంగా పనిచేసే ఉద్యోగులను మాత్రమే ఆలయంలో కొనసాగిస్తూ, తమకు సహకరించని వారిని మార్చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది ఉద్యోగులను ఉద్దేశపూర్వకంగా తొలగించి, ప్రత్యేక వర్గాలకు చెందిన వ్యక్తులను కీలక స్థానాల్లో నియమిస్తున్నారని సమాచారం. ఈ మార్పుల వెనుక ఆలయ ఆదాయంపై పట్టు సాధించాలనే ప్రయత్నాలున్నాయనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కోట్ల రూపాయల విలువైన ఆలయ భూములు గతంలో అక్రమంగా అమ్ముడయ్యాయనే ఆరోపణలు పలుమార్లు వెలుగులోకి వచ్చినప్పటికీ ఇప్పటివరకు బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆలయ ఆస్తులను కాపాడాల్సిన అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఆలయ భూముల రికార్డులను పూర్తిగా పరిశీలించి, అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇక ఆలయంలో ఓ లేడీ అధికారి కీలకంగా వ్యవహరిస్తున్నారనే ప్రచారం ప్రస్తుతం స్థానికంగా హాట్ టాపిక్‌గా మారింది. ఆమెకే అన్ని అధికారాలు కేంద్రీకృతమయ్యాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు అంతా ఆమె చుట్టూనే తిరుగుతున్నారని, కీలక నిర్ణయాలన్నీ ఆమె ఆధ్వర్యంలోనే జరుగుతున్నాయని ప్రచారం సాగుతోంది. ఆమెకు అంత ప్రాధాన్యత ఎందుకు ఇస్తున్నారు? ఆలయ వ్యవహారాల్లో ఆమె పాత్ర ఏమిటి? అనే ప్రశ్నలు ప్రజల్లో చర్చనీయాంశంగా మారాయి. ఇటీవల రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి స్వయంగా ఆలయ వ్యవహారాలపై హెచ్చరికలు చేసినప్పటికీ పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని స్థానికులు చెబుతున్నారు. మంత్రి ఇలాకాలోనే ఈ తరహా ఆరోపణలు వెల్లువెత్తడం ప్రభుత్వ ప్రతిష్టకు కూడా మచ్చ తెస్తోందని అభిప్రాయపడుతున్నారు. భోగేశ్వర ఆలయానికి అత్యంత సమీపంలోనే దేవాదాయ శాఖ అధికారులు ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. పలుమార్లు ఫిర్యాదులు, ఆరోపణలు వచ్చినా అధికారులు స్పందించకపోవడం వెనుక కారణాలేమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది. భక్తుల విశ్వాసాలతో రాజకీయాలు ఆడకుండా ఆలయ ప్రతిష్టను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు. ఆలయ ఆదాయం, భూములు, ప్రత్యేక పూజల వసూళ్లు, ఉద్యోగుల బదిలీలు, రికార్డుల నిర్వహణపై ప్రభుత్వం వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే అధికారికంగా వచ్చిన ప్రతి రూపాయికి సంబంధించిన పూర్తి లెక్కలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని, ఆలయ ఆడిట్ నివేదికలను పారదర్శకంగా ప్రకటించాలని భక్తులు కోరుతున్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV సామాన్యుడి ఆయుధంగా

# బాలికపై లైంగిక వేధింపులు

**కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు**
**హైదరాబాద్‌లోని పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేసు**
**బాలిక, ఆమె కుటుంబం తనను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారంటూ భగీరథ్ ఎదురు ఫిర్యాదు**
**ఇది తనపై జరుగుతున్న రాజకీయ కుట్ర అని ఆరోపించిన బండి సంజయ్**
**ఈ వ్యవహారంపై బీఆర్ఎస్, బీజేపీ మధ్య మొదలైన మాటల యుద్ధం**
**రెండు వర్గాల ఫిర్యాదులతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్ తీవ్ర వివాదంలో చిక్కుకున్నారు. ఓ బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించారన్న ఆరోపణలపై ఆయనపై పోక్సో కేసు నమోదు కాగా, తనను పెళ్లి చేసుకోవాలని, లేదంటే రూ.5 కోట్లు ఇవ్వాలని సదరు యువతి కుటుంబం బ్లాక్‌మెయిల్ చేస్తోందంటూ భగీరథ్ ఎదురు ఫిర్యాదు చేశారు. ఈ పరస్పర ఫిర్యాదులతో ఈ వ్యవహారం సంచలనంగా మారింది. హైదరాబాద్‌లోని కుత్బుల్లాపూర్ సుచిత్ర ప్రాంతానికి చెందిన 17 ఏళ్ల బాలిక తల్లి శుక్రవారం పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతేడాది డిసెంబర్ 31న మొయినాబాద్‌లోని ఓ ఫామ్‌హౌస్‌లో జరిగిన వేడుకల్లో బండి భగీరథ్ (24), తన కుమార్తెకు బలవంతంగా మద్యం తాగించి, అసభ్యంగా ప్రవర్తించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఘటన జరిగిన నాటి నుంచి బాలిక డిప్రెషన్‌లో ఉండటం వల్ల ఫిర్యాదు చేయడంలో ఆలస్యమైందని ఆమె తల్లి పోలీసులకు వివరించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా పోలీసులు భగీరథ్‌పై పోక్సో చట్టంలోని సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ విజయ్ వర్ధన్ తెలిపారు. మరోవైపు సదరు బాలిక, ఆమె తల్లిదండ్రులు తనను బ్లాక్‌మెయిల్ చేస్తున్నారంటూ భగీరథ్ కరీంనగర్ టూటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్నేహితుల ద్వారా పరిచయమైన ఆమెతో స్నేహపూర్వక సంబంధం ఉందని, ఇప్పుడు తనను పెళ్లి చేసుకోవాలని, లేదంటే రూ.5 కోట్లు ఇవ్వాలని బెదిరిస్తున్నారని తన ఫిర్యాదులో ఆరోపించారు. ఇప్పటికే ఆమె తండ్రికి రూ.50 వేలు ఇచ్చినట్లు కూడా పేర్కొన్నారు. ఈ మేరకు పోలీసులు బాలిక, ఆమె కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేశారు. ఈ వ్యవహారంలో మరికొన్ని కీలక అంశాలు కూడా వెలుగులోకి వచ్చాయి. సదరు బాలికతో తన స్నేహితులు కూడా వేధింపులు ఎదుర్కొన్నారని, వారి ఫిర్యాదుతో ఏప్రిల్ 21న నిర్మల్ పోలీస్ స్టేషన్‌లో ఆమెపై కేసు నమోదైందని భగీరథ్ తెలిపారు. మరోవైపు, 2022లో సదరు బాలిక తండ్రిపై ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారిని కిడ్నాప్ చేసి రూ.3 కోట్లు డిమాండ్ చేశారన్న ఆరోపణలతో నిర్మల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలపై కేంద్రమంత్రి బండి సంజయ్ స్పందించారు. తనను రాజకీయంగా ఎదుర్కోలేకే తన కుమారుడిని వివాదంలోకి లాగుతున్నారని ఆరోపించారు. తాను కేంద్రమంత్రి స్థాయికి ఎదగడాన్ని జీర్ణించుకోలేని శక్తులు పన్నిన కుట్ర ఇదని, న్యాయవ్యవస్థే నిజానిజాలు తేలుస్తుందని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మరోవైపు, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ ఈ ఘటనపై స్పందిస్తూ.. ప్రధాని మోదీ 'బేటీ బచావో' నినాదం ఏమైందని, కేంద్రమంత్రి కుమారుడిపై ఏం చర్యలు తీసుకుంటారని ప్రశ్నించారు.

# హైదరాబాద్‌లో ఎన్టీఆర్ ట్రస్ట్ తలసేమియా రన్..

**జెండా ఊపి ప్రారంభించిన భువనేశ్వరి**
**తలసేమియాపై అవగాహన కోసం హైదరాబాద్‌లో భారీ రన్**
**జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎన్టీఆర్ ట్రస్ట్ ట్రస్టీ భువనేశ్వరి**
**దేశంలో ఏటా 12 వేల మంది చిన్నారులు తలసేమియాతో జన్మిస్తున్నారన్న భువనేశ్వరి**
**రక్తదానంపై అపోహలు వీడి ముందుకు రావాలని పిలుపు**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



తలసేమియా వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆదివారం హైదరాబాద్‌లో భారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నగరంలోని నెక్లెస్ రోడ్డులో 'తలసేమియా రన్'ను ఘనంగా నిర్వహించింది. జలవిహార్ వద్ద జరిగిన ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి రన్‌ను ప్రారంభించారు. ఈ పరుగులో 3ఖ, 5ఖ, 10ఖ విభాగాల్లో యువత, నగరవాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి మాట్లాడుతూ తలసేమియా వ్యాధి తీవ్రతను వివరించారు. "దేశంలో ఏటా 12 వేల మంది చిన్నారులు తలసేమియాతో జన్మిస్తున్నారు. ఈ వ్యాధి కారణంగా ఎందరో చిన్నారులు ప్రాణాలు కోల్పోతున్నారు. బాధితులను కాపాడేందుకు రక్తమార్పిడి ఒక్కటే మార్గం. రక్తదానంపై అపోహలు వీడి ముందుకు రావాలి. యువత తప్పనిసరిగా స్క్రీనింగ్ చేయించుకోవడం ద్వారా భవిష్యత్ తరాలను కాపాడవచ్చు" అని ఆమె పిలుపునిచ్చారు. ఈ అవగాహన కార్యక్రమానికి భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ తలసేమియా బాధితులకు ఉచితంగా రక్తం, మందులు అందిస్తోందని భువనేశ్వరి గుర్తుచేశారు. త్వరలోనే విజయవాడ, అనంతపురంలో కొత్తగా తలసేమియా కేంద్రాలు, బ్లడ్ బ్యాంకులను ఏర్పాటు చేయనున్నట్లు ఆమె ప్రకటించారు. సామాజిక బాధ్యతగా చేపట్టిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, నగర పౌరులు పాల్గొన్నారు.

# ఐపీఎస్ భార్య హత్య కేసు.. పనిమనిషి కల్పన కోసం పోలీసుల వేట

**విశ్రాంత ఐపీఎస్ అధికారి భార్య హత్య కేసులో దర్యాప్తు ముమ్మరం**
**పనిమనిషి కల్పనే ప్రధాన నిందితురాలని పోలీసుల నిర్ధారణ**
**పక్కా పథకం ప్రకారమే దోపిడీ, హత్య జరిగిందని అనుమానం**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

హైదరాబాద్, జూబ్లీహిల్స్‌లో సంచలనం సృష్టించిన విశ్రాంత ఐపీఎస్ అధికారి వినయ్ రంజన్ రే భార్య తనూజ (60) హత్య కేసులో నిందితుల కోసం పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు. గురువారం అర్ధరాత్రి జరిగిన ఈ ఘటనలో ఊపిరాడకుండా చేసి ఆమెను హత్య చేసినట్లు పోస్టుమార్టం ప్రాథమిక నివేదికలో వెల్లడైంది. ఉన్నతాధికారులు నివసించే ప్రశాసన్‌నగర్‌లో ఇంతటి దారుణం జరగడంతో ఈ కేసును పోలీసులు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. దర్యాప్తు కోసం పదికి పైగా ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. సుమారు 200 సీసీటీవీ కెమెరాల ఫుటేజీని విశ్లేషించి కీలక ఆధారాలు సేకరించారు. ప్రధాన నిందితురాలు, ఇంట్లో పనిమనిషిగా చేరిన కల్పన తన సహచరులతో కలిసి ఆటోలో నాంపల్లికి వెళ్లి, అక్కడి నుంచి తెలంగాణ ఎక్స్‌ప్రెస్‌లో నాగ్‌పూర్ వైపు పారిపోయినట్లు గుర్తించారు. అయితే, పోలీసులను తప్పుదోవ పట్టించేందుకు నిందితులు మార్గమధ్యంలోనే రైలు దిగిపోయి ఉంటారని అనుమానిస్తున్నారు. కొన్ని టాస్క్‌ఫోర్స్ బృందాలు శుక్రవారం సాయంత్రానికే నేపాల్ సరిహద్దులకు చేరుకున్నట్లు సమాచారం. ఈ దోపిడీ, హత్య వెనుక పక్కా ప్రణాళిక ఉందని పోలీసులు నిర్ధారించారు. పనిలో చేరడం దగ్గర నుంచి దోపిడీ వరకు బయటి వ్యక్తుల ఆదేశాలతోనే కల్పన నడుచుకుందని భావిస్తున్నారు. ఆమెకు సన్నిహితంగా ఉన్న పలువురు నేపాలీ మహిళలను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. నిందితులు ముగ్గురా, నలుగురా అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఘటనా స్థలంలో లభించిన సెల్‌ఫోన్ల ఆధారంగా కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణలో రూ. 9,400 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ప్రధాని మోదీ

**ప్రధాని మోదీ చేతుల మీదుగా తెలంగాణలో రూ. 9,400 కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభం**
**జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, టెక్స్‌టైల్ పార్కుకు శంకుస్థాపన**
**భారత్ 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్' వేగంతో దూసుకెళ్తోందన్న ప్రధాని మోదీ**
**ఈ ప్రాజెక్టులతో కనెక్టివిటీ మెరుగుపడి, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని హామీ**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా తెలంగాణలో సుమారు రూ. 9,400 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ, పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొన్నారు. హైదరాబాద్-పనాజీ ఎకనామిక్ కారిడార్: ఇందులో భాగంగా సూరారం నుంచి మహబూబ్‌నగర్ వరకు రూ. 3,180 కోట్లతో 84 కిలోమీటర్ల మేర నాలుగు వరుసల రహదారి నిర్మాణ పనులు. కాజీపేట-విజయవాడ మల్టీ-ట్రాకింగ్: ఈ ప్రాజెక్టులో భాగంగా రూ. 1,200 కోట్లతో నిర్మించిన 118 కిలోమీటర్ల రైల్వే లైన్లను జాతికి అంకితం చేశారు. కాజీపేట రైల్ అండర్ బైపాస్: కాజీపేట జంక్షన్‌లో రైళ్ల రాకపోకలను సులభతరం చేసేందుకు రూ. 2,300 కోట్లతో నిర్మించిన 21 కిలోమీటర్ల బైపాస్‌ను ప్రారంభించారు. గ్రీన్‌ఫీల్డ్ పీఓఎల్ టెర్మినల్: మల్కాపూర్‌లో ఇండియన్ ఆయిల్ ఆధ్వర్యంలో నిర్మించిన గ్రీన్‌ఫీల్డ్ పెట్రోలియం, ఆయిల్, లూబ్రికెంట్స్ (పీఓఎల్) టెర్మినల్‌ను ప్రారంభించారు. పీఎం మిత్ర పార్క్: వరంగల్‌లోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో రూ. 1,700 కోట్లతో ఏర్పాటు చేయనున్న పీఎం మిత్ర పార్కుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగించారు. "నేటి భారత్ 'రిఫార్మ్ ఎక్స్‌ప్రెస్' మీద నడుస్తోంది. అదే సమయంలో ఆధునిక మౌలిక సదుపాయాలను కూడా వేగంగా నిర్మిస్తోంది. ఈ రోజు శంకుస్థాపన చేసిన ప్రాజెక్టులు వేలాది ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తాయి, తెలంగాణ కనెక్టివిటీని మరింత బలోపేతం చేస్తాయి" అని మోదీ అన్నారు. "ఒకప్పుడు ప్రపంచంలో భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నప్పుడు, మన టెక్స్‌టైల్ పరిశ్రమ కీలక పాత్ర పోషించింది. ఇప్పుడు వరంగల్‌లోని పీఎం మిత్ర పార్క్ దేశంలో టెక్స్‌టైల్ విప్లవాన్ని వేగవంతం చేస్తుంది" అని ఆశాభావం వ్యక్తం చేశారు. "గత 12 ఏళ్లుగా ఆధునిక కనెక్టివిటీకి మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. రోడ్లు, రైల్వేలు, విమానాశ్రయాలు... ఇలా ప్రతి రవాణా మార్గంపై అపూర్వమైన పెట్టుబడులు పెడుతున్నాం. గత 11 ఏళ్లలో తెలంగాణలో జాతీయ రహదారుల నెట్‌వర్క్ రెట్టింపు అయింది. కేవలం జాతీయ రహదారుల కోసమే సుమారు రూ. 1.75 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టాం" అని వివరించారు. రైల్వే బడ్జెట్‌పై మాట్లాడుతూ, "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రైల్వే బడ్జెట్ రూ. 1,000 కోట్ల కంటే తక్కువగా ఉండేది. కానీ నేడు ఒక్క తెలంగాణకే ఈ ఏడాది రూ. 5,500 కోట్ల బడ్జెట్ కేటాయించాం. ప్రస్తుతం రాష్ట్రంలో రూ. 50,000 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి" అని తెలిపారు. ప్రపంచంలో ఇంధన భద్రత ప్రాముఖ్యత పెరిగిందని, అందుకే తమ ప్రభుత్వం దీనిపై భారీగా పెట్టుబడులు పెడుతోందని చెప్పారు. సౌరశక్తిలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామి దేశాల్లో ఒకటిగా నిలిచిందని అన్నారు. "ఈ మౌలిక సదుపాయాల కోసం కేంద్ర ప్రభుత్వం వేల కోట్లు పెట్టుబడి పెడుతోంది. ఇది తెలంగాణ యువతకు కొత్త ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. తెలంగాణలోని ప్రతి కుటుంబ సభ్యుని కలలను నెరవేర్చడానికి కేంద్ర ప్రభుత్వం మరింత వేగంతో పని చేస్తుందని హామీ ఇస్తున్నాను" అని ప్రధాని తన ప్రసంగాన్ని ముగించారు.

# మోదీ పెద్ద మనసు కలవారని వాళ్లు చెబుతుంటారు ఆ పెద్ద మనసుతో సహకరించండి: మోదీకి రేవంత్ విజ్ఞప్తి

**తెలంగాణ అభివృద్ధికి ప్రధాని మోదీ సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి వినతి**
**గుజరాత్ మోడల్ నిర్మాణంలో మన్మోహన్ సింగ్ సహకరించినట్టే తనకు మద్దతివ్వాలని విజ్ఞప్తి**
**2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతామని హామీ**
**రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రాజెక్టులపై ప్రత్యేకంగా సమీక్షించాలని మనవి**

హైదరాబాద్, జై భీమ్ న్యూస్

తెలంగాణ అభివృద్ధికి, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా హెచ్ఐసీసీలో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి హిందీలో ప్రసంగించి అందరి దృష్టిని ఆకర్షించారు. దేశాభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేస్తామని స్పష్టం చేస్తూనే, తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలను ప్రధాని ముందుంచారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడూ మోదీ చాలా పెద్ద మనసున్నవారని చెబుతుంటారు, ఆ పెద్ద మనసుతో తెలంగాణ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని మోదీని రేవంత్ కోరారు. దేశ ప్రగతికి సంబంధించిన విషయాల్లో రాజకీయాలు చేయబోమని, వికసిత్ భారత్ నిర్మాణంలో తెలంగాణను భాగస్వామిని చేస్తామని ఆయన ప్రధానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం కేవలం కేంద్ర ప్రభుత్వానిది కాదని, ఇది తెలంగాణ అభివృద్ధి ఉత్సవమని రేవంత్ రెడ్డి అన్నారు. "ప్రధాని మోదీ వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని ప్రకటించిన రోజే, దానికి అనుగుణంగా మేం 'తెలంగాణ రైజింగ్ 2047' పాలసీ డాక్యుమెంట్‌ను విడుదల చేశాం. దేశాన్ని 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న మీ కలను సాకారం చేయడంలో తెలంగాణ 10% వాటాను అందిస్తుంది. దేశ జనాభాలో 3% కంటే తక్కువ ఉన్నప్పటికీ, దేశ జీడీపీలో 5% వాటాను తెలంగాణ అందిస్తోంది. రానున్న రోజుల్లో దీన్ని 10 శాతానికి పెంచడమే మా లక్ష్యం" అని వివరించారు. ఈ లక్ష్య సాధన కోసం ఒక ఆసక్తికరమైన పోలికను ప్రధాని ముందుంచారు. "గతంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు, మీరు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆనాడు మీ 'గుజరాత్ మోడల్'కు ఆయన సహకరించారు. ఇప్పుడు మీరు ప్రధానిగా ఉండగా, నేను ముఖ్యమంత్రిగా ఉన్నాను. రాష్ట్ర ప్రజలు నాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. రానున్న పదేళ్లలో 'తెలంగాణ మోడల్' నిర్మించి, 2034 నాటికి రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికి మీ ఆశీస్సులు, సహకారం ఎంతో అవసరం" అని రేవంత్ విజ్ఞప్తి చేశారు. దేశానికి ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్ నగరాలు గ్రోత్ ఇంజన్ల వంటివని, ఈ నగరాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ నగరాల నుంచి వచ్చే అభివృద్ధి ప్రతిపాదనలకు సత్వరమే అనుమతులు ఇచ్చేందుకు ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ)లో ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ లేదా సింగిల్ విండో వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణకు అత్యంత కీలకమైన రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో రైలు విస్తరణ, మూసీ నది సుందరీకరణ, ఫ్యూచర్ సిటీ రేడియల్ రోడ్లు, హైదరాబాద్-మచిలీపట్నం పోర్టు మధ్య 12 లైన్ల ఎక్స్‌ప్రెస్ హైవే, రైల్వే లైన్ వంటి పెండింగ్ ప్రాజెక్టులను సీఎం రేవంత్ ప్రస్తావించారు. "ఈ ప్రాజెక్టులపై చర్చించేందుకు తెలంగాణ కోసం ఒక రెండు గంటల సమయం కేటాయించి ప్రత్యేక సమీక్ష నిర్వహించండి. మా ప్రతిపాదనలన్నింటినీ మీ ముందు ఉంచుతాం" అని కోరారు.

# మనం చేసే పని మన మనసు చెప్పిన దారిలోనే ఉండాలి: శోభిత ధూళిపాళ

**మనల్ని మనం గౌరవించుకోవడం ముఖ్యమన్న శోభిత**
**మహిళలు ఒకరినొకరు ప్రోత్సహించుకోవాలని సూచన**
**అప్పుడే మహిళలు సమాజంలో ఎత్తుకు ఎదుగుతారని వ్యాఖ్య**



సినీ నటి, హీరో అక్కినేని నాగచైతన్య భార్య శోభిత ధూళిపాళ తన కెరీర్‌తోనే కాకుండా, తన వ్యక్తిత్వంతోనూ ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటారు. నాగచైతన్యతో వివాహం తర్వాత వ్యక్తిగత జీవితాన్ని ఆస్వాదిస్తూనే, వృత్తి పరంగా కూడా ఆమె బిజీగా ఉంటున్నారు. దుబాయ్‌కు చెందిన ప్రముఖ తెలుగు ఇన్‌ఫ్లుయెన్సర్ శ్రీలత అడెపల్లి, ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న తెలుగు మహిళలను అభినందిస్తూ ఒక ప్రత్యేక వీడియోను రూపొందించారు. ఈ జాబితాలో శోభిత పేరును కూడా ప్రస్తావించడం విశేషం. ప్రపంచ వేదికలపై తెలుగు వారి ప్రతిభను చాటుతున్న మహిళలందరినీ ఒకే చోట చేర్చి గౌరవించడం అందరినీ ఆకట్టుకుంది. శ్రీలత పోస్ట్‌పై శోభిత స్పందిస్తూ తన జీవిత సూత్రాన్ని పంచుకున్నారు. జీవితంలో మనం చేసే ప్రతి పని మన మనసు చెప్పిన దారిలోనే ఉండాలని... అప్పుడే ఆ క్షణాలు అర్థవంతంగా ఉంటాయని చెప్పారు. ఇతరుల కోసం కాకుండా, మనకు మనం నిజాయతీగా ఉండటం, మనల్ని మనం గౌరవించుకోవడం అత్యంత ముఖ్యమని అన్నారు. ఒకరినొకరు ప్రోత్సహించుకోవడం ద్వారానే సమాజంలో మహిళలు మరింత ఎత్తుకు ఎదుగుతారని తెలిపారు.